18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | పేజీలు 9


## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్



సోమవారం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈఓ స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్‌హాల్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానమిస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపరిష్కార ప్రగతిని ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



## మారని తీరు.. తప్పని ట్రాఫిక్ తిప్పలు..

# అత్యవసరానికి అడ్డంకులే..!



- రోడ్డు వ్యాపారులతో నిత్యం ట్రాఫిక్ అంతరాయమే
- రైతు బజార్లను వాడుకోని ఫుట్ పాత్ వ్యాపారస్తులు..
- పట్టించుకోని ట్రాఫిక్, నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు
- ట్రాఫిక్ రహిత చిత్తూరు శాసనసభ్యుల కల నెరవేరేనా ?

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య జఠిలమై నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రం అయిన చిత్తూరు నగరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉండడం కారణంగా వీరు రాష్ట్రాల నుండి చిత్తూరు మీదుగా వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. అలాగే జిల్లా కేంద్రమైన చిత్తూరు నందు ప్రధాన ప్రాంతాలలో సైతం వాహనాల అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా చిత్ర నగరం ఇరుకుగా ఉండడంతో సక్రమమైన భారీ రహదారులు లేకపోవడం కూడా ఈ ట్రాఫిక్ అంతరాయానికి కారణం కూడా అవుతుంది. ఈ రహదారులలో కనీసం అత్యవసర సేవలకు సంబంధించిన అంబులెన్స్ వెళ్లాలన్న తీవ్ర ఇబ్బంది పడి మరి వెళ్ళవలసి వస్తోంది. కొన్ని సందర్భాలలో సకాలంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోలేక పురాణాలు కూడా కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటన్నిటిపై తగిన చర్యలు చేపట్టవలసిన ట్రాఫిక్ యంత్రాంగం నిస్సహాయ స్థితిలో ఉండడంతో ప్రజలకు నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారిన చిత్తూరు నియోజకవర్గ కేంద్రమైన చిత్తూరు నగర ప్రజల ట్రాఫిక్ సమస్యను మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు

మిగతా 8లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వచ్చే ఫిర్యాదులను అలసత్వం చేయకండి

### ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను అలసత్వం చేయకండి అని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సంబంధిత పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు భవనంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో 25 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ప్రజా ఫిర్యా దుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీని చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించు కున్నారు. జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శ్రీకాళహస్తిశ్వరస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వానం పత్రికను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఈవో పీ బాపిరెడ్డి. వేద పండితులు. దేవస్థానం అధికారులు సోమవారం అమరావతి సచివాలయంలో అందించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందించి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఆలయ ఈవో బాపి రెడ్డి వేదపండితులు స్వామి శేషవస్త్రాన్ని ముఖ్యమంత్రికి అందించి ఆశీర్వాదం చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని దీవించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 2025 ఈ సంవత్సరం జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి, ఆలయ ఈఓకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## భారత స్వాతంత్ర్యోద్యమం ఆంధ్ర ముస్లిం యోధులు గ్రంథం బహూకరణ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరులో స్వాతంత్ర్య సమరయోధుల వర్ణ చిత్రాల ప్రదర్శనకు అవకాశం కల్పించిన దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంత రావుకు ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారంఆకళాశాలగ్రంథాలయానికి ఆయన రచించిన భారత స్వాతంత్ర్యోద్యమం ఆంధ్ర ముస్లిం యోధులు గ్రంథాన్ని అందించారు. దీనికి స్పందించిన ప్రిన్సిపల్, ఈ విలువైన గ్రంథం విద్యార్థులు, చరిత్ర అధ్యాపకులు సద్వినియోగం చేసుకుంటారన్నారు. వారి వెంట ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ సభ్యులు, టీడీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీం, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ. సాలార్, రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, రఫీ, ఇలియాజ్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం ఏఆర్ రోటరీ భవనంలో జరిగినది. ఈ కార్యక్రమంలో 26 మంది నిరుపేద వృద్ధులకు బియ్యం, ఫలసరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరియన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జి.జి. నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ బి.దశరధరామి రెడ్డి, రోటేరియన్ బి.మయూరి శ్యామ్ యాదవ్ ,రోటేరియన్స్ రాంప్రసాద్ , రవికుమార్, బలరాం రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్న




## గర్భిణీలకు భోజనాలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టమాటో మర్చంట్ సెల్వం దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేద గర్భిణీలకు డాక్టర్ షరీనా చేతుల మీదుగా వెజిటేబుల్ రైస్, గుడ్డు, అరటి పండ్లను పంపిణీ చేశారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రోగ్రాంకి దాతగా వ్యవహరించిన టమాటో మర్చంట్ సెల్వం అభినందించారు జనవిజ్ఞాన వేదిక 11 సంవత్సరముల నుండి నిరంతరాయంగా మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం కలిగిన భోజనం ఏర్పాటు చేస్తున్నారని జే.వి.వి. సభ్యులందరికీ ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉండి వారి ఆలోచనా విధానాలు ఫలించే విధంగా దీవించాలని కోరారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు కూడా ప్రతి నెలలో రక్తం యొక్క శాతాన్ని చూసుకుంటూ ఆరోగ్యంగా ఉంటూ పౌష్టికాహారం తీసుకొని తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బ్యాంకులో అకౌంట్ కలిగి ఉంటే ఉచిత డెలివరీ అయిన తర్వాత ప్రభుత్వం వారు మీ ఖాతాలో రూ.5వేలు జమ చేస్తారని, ప్రతి ఒక్కరు ఖాతా కలిగి ఉంటూ డాక్టర్ సలహా మేరకు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ప్రభాకర్, ఇబ్రహీం, ఆనంద్, సుబ్బారావు, శ్రీనివాసాచారి, సాయి, రజినికాంత్, అంగన్వాడి కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**తడ, మేజర్‌న్యూస్:** చెన్నై - నెల్లూరు నేషనల్ హైవే రోడ్లు ప్రక్కన తన ఇంటి వద్ద నుండి కూలి పనికి సోమవారం ఉదయం 6గంటల ప్రాంతంలో బయలుదేరి చెన్నైలైన్ మార్టిన్‌లో నడుచుకుంటూ వెళ్ళుతుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీ కొన్న సంఘటనలో పన్నంగారి గ్రామానికి చెందిన బంగారు సారంగన్(55) మృతి చెందాడు, మృతుడిపై వాహన చక్రాలు వెళ్ళడంతో తల, ముఖం, నడుము, బలమైన రక్త గాయాలు తగలడంతో అతను సంఘటన ప్రదేశంలోనే చనిపోయాడు. ఢీ కొన్న వాహనదారుడు హైవేలో ఆపకుండా వెళ్ళిపోయాడు. మృతుడికి కుమారుడైన జగన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పాఠశాలల్లో డీ వార్మింగ్ డే

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముదుగోళం జడ్పీ హైస్కూల్ , కాణిపాకం జడ్పీ హైస్కూల్లో వైద్య అధికారులు డాక్టర్ ఏ .స్వాతి సింధూర డాక్టర్ టి. రాజేశ్వరి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు, ఆల్బెండొజోల మాత్రలు మ్రింగించడం జరిగింది. విద్యార్థులకు నులిపురుగుల నివారణ గురించి, అనీమియా గురించి, హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శివయ్య పిహెచ్ఎన్ వేదవతి, హెల్త్ సూపర్వైజర్స్ మనోహర్, నాగరత్నమ్మ, ఎంఎల్‌హెచ్ పి.అనిత, ఏఎన్ఎంస్ మాధవి, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాలు పార్వతి, వల్లెమ్మ, తేజోవతి, విజయ శాంతి పాల్గొన్నారు.



# ఏకేపీఎల్ సీఎస్ఆర్ రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ




**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రాజెక్ట్ ప్రభావిత, సమీప గ్రామాల స్థానిక రైతులకు సాధికారత కల్పించే ప్రయత్నంలో, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) జగదీష్ పటేల్ రైతు స్నేహ బందనం కార్యక్రమంలో కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌తో అనుబంధించబడిన రైతులకు ట్రాక్టర్, ఇ-రిక్షా మరియు స్ప్రేయర్లు వంటి వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఎకెపిఎల్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద అదానీ ఫౌండేషన్ వ్యవసాయ ఇన్పుట్ ఖర్చును తగ్గించడం మరియు భూమి యొక్క యూనిట్ ప్రాంతానికి పంట ఉత్పత్తిని పెంచడం ద్వారా ఆర్థిక, సామాజిక రంగంలో రైతులకు సాధికారత కల్పించడానికి కెఎఫ్పిఎల్ ప్రోత్సహించిందని గుర్తు చేసుకోవచ్చు. కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత సిఇఒ మాట్లాడుతూ ఎకెపిఎల్ తన సిఎస్ఆర్ విభాగం అదానీ ఫౌండేషన్ ద్వారా రైతులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది, దీని కోసం రైతులకు వ్యవసాయ భూముల ఉత్పాదకతను పెంచడానికి వివిధ వ్యవసాయ పద్ధతులను అందిస్తున్నారు. రైతుల ఆదాయ స్థాయిలను పెంచుతుంది. సీఎస్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ మాట్లాడుతూ, వేరుశెనగ విత్తనాలు, జిప్సం, మోటారు స్ప్రేయర్లు, హార్టికల్చర్ ప్లాంట్లు మొదలైన వాటికి అదానీ ఫౌండేషన్ వ్యవసాయ ఇన్పుట్ మద్దతును అందిస్తోందని అన్నారు. కెఎఫ్పి. సిఎల్ తో అనుబంధం ఉన్న రైతులకు, ముఖ్యంగా తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ కొత్తూరు, గుమ్మళ్లదిబ్బ పాత్తూరు, లింగవరం, బల్లవోలు, యెరూరు, వరగలి వంటి పరిధిలోని గ్రామాల రైతులకు, గుమ్మళ్లదిబ్బ, తమ్మినపట్నం, బల్లవోలు, ఏరూరు, నారికేలపల్లిలకు చెందిన 30 మంది రైతులకు సీఈవో-ఏకేపీఎల్ చేతుల్లో మోటారు స్ప్రేయర్లు అందుకున్నారు. వేప ద్రావణం తయారీ శిక్షణ, వెర్మికంపోస్ట్ తయారీ శిక్షణ మరియు చీపురు తయారీ శిక్షణ పొందిన మరియు సంబంధిత ఆదాయాన్ని సృష్టించే కార్యకలాపాలలో నిమగ్నమైన మహిళా సమూహాలను శ్రీ జగదీష్ పటేల్ గుర్తించి, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన శుభ్రపరిచే పదార్థాలు మరియు వ్యవసాయ పురుగుమందుల అవసరాలను తీర్చడానికి ఉత్పత్తి స్థాయిని పెంచడానికి ప్రోత్సహించారు. గుమ్మల్డిబా కొత్తూరు గ్రామానికి చెందిన 10 మంది మహిళల బృందం పోలేరామా తల్లి ఉమెన్స్ గ్రూప్ 9 ఫిబ్రవరి 2025న సహజ పురుగుమందుల తయారీ వేప ద్రావణం శిక్షణను పూర్తి చేసింది. ఈ కార్యక్రమంలో, సిఇఒ జగదీష్ పటేల్ వంటగది వ్యర్థాల సేకరణ, మార్కెటింగ్, సుగంధ ద్రవ్యాల అమ్మకం కోసం ఇ-రిక్షాను పొలేరమ్మ తల్లి ఉమెన్స్ గ్రూప్కు అందజేశారు. కార్పొరేట్ వ్యవహారాల విభాగం అధిపతి మృత్యుంజయ్ రామ్, హెచ్ఆర్ అడ్మిన్ విభాగం అధిపతి అనురాగ్ ద్వివేది, సెక్యూరిటీ విభాగం అధిపతి మేజర్ వెంకటేష్ భాస్కర్, జెడ్పీహెచ్ఎస్ కృష్ణపట్నం ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ పి. సరళ, ఎడ్యుకేటర్ డి. రాధికా, ఇతరులు పాల్గొన్నారు. సుబ్రమణ్యం, సర్పంచ్ తమ్మిన్నపట్నం గ్రామ పంచాయతీ, కొలంగరి శ్రీనివాసులు, పెడా కాపు, వావిల పోలయ్య, నదిపి కాపు కారి పోలయ్య గుమ్మళ్లదిబ్బ కొతురుకు చెందిన చిన్న కాపు, రామదాసు, పెద్ద కాపు, నరసింహులు, నదిపి కాపు, మస్తనాయ, గుమ్మళ్లదిబ్బ పాతూరుకు చెందిన చిన్న కాపు అదానీ ఫౌండేషన్ చేస్తున్న మంచి సామాజిక అభివృద్ధి పనులను ప్రశంసించారు. రైతు స్నేహ బందనం కార్యక్రమంలో సుమారు 250 మంది రైతులు, గ్రామీణ మహిళలు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కెఎఫ్‌పిసిఎల్. సిఇఒ వెంకట్స్వర్లు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, కెఎఫ్ పిసిఎల్‌కి చెందిన షేక్ షఫీ, డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, రవీంద్ర, అరుణ్, షేక్ షాహుల్ హమీద్, పి.మురళి, కె.రమేష్ బాబు, అదానీ ఫౌండేషన్కు చెందిన మొలకమ్మ ఎకెపిఎల్ మేనేజ్మెంట్ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మైనారిటీ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుని స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షుడు బావాజాన్ ఈనెల 4వ తేదీన బేలుపల్లి లో పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై పట్టణానికి వస్తుండగా కొలమాసనపల్లి సమీపంలో మరొక ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బావాజాన్ తీవ్రంగా గాయపడ్డాడు. చిత్తూరు ఆసుపత్రిలో చికిత్సల అనంతరం డిస్చార్జ్ కావడంతో స్థానిక టిడిపి నేతలతో కలిసి ఆయన బావాజాన్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి.బాలాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాంద్ భాషా, నాయకులు శ్రీధర్, జగ తదితరులున్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

### విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని హితవు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఈ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ పెట్టగలరని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను చేపడుతున్నా యన్నారు. అందులో భాగంగా కంటిచూపు సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ వాడకంతో కంటి చూపును త్వరగా కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. అనంతరం కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పలువురు విద్యార్థినిలకు ఆయన కంటి అద్దాలను పంపిణీ చేశారు.



## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో. జూనియర్ కళాశాలల్లో 4962 మంది పిల్లలకు ఆల్బండాజోలు మాత్ర ఇవ్వబడునని. మాత్ర మధ్యాహ్న భోజనం తర్వాత నమిలి మింగించవలెను. ప్రైవేట్‌లో మాత్ర ఖరీదు రూ.25లు. ప్రభుత్వంలో మాత్ర ఉచితంగా ఇస్తారని, నాలుగు రకాల నులిపురుగులు కలవు. నులిపురుగుల వలన రక్తహీనత కలుగును.తద్వారా బరువు పెరగక పోవడం, తరచూ అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని, చౌడేపల్లి , లద్దిగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 10037 మంది పిల్లలకు గాను 9808 మంది పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయప్రకాష్, అధ్యాపక బృందం, సూపర్ వైజర్ బహుద్దీన్, ఏఎన్ఎం లత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకి అందుబాటులో ఎరువులు: ఏఓ స్రవంతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఎరువులు ఉన్నాయని ఏఓ స్రవంతి తెలిపారు. సోమవారం మండలంలోని కేకేవి.పురం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులకు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో నిత్యం ఎరువులు అందు బాటులో ఉంటాయని, రైతులకు సంబంధించిన అనేక సూచనలు సలహాలు ఇవ్వడానికి వీఏవోలు ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన భూ హక్కు పోస్టల్ రిజిస్టర్‌లో ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సేవా సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.



## ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** 1-19 ఏళ్ల పిల్లలందరు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నరహరిపేట ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో తరచుగా వచ్చే కడుపులో నొప్పికి నులిపురుగులు కారణమని పలు అధ్యయనాల్లో తేలినట్లు తెలిపారు. అందువల్ల అల్బెండజోల్ ప్రతి ఆరు నెలలకోసారి వైద్యులు పర్యవేక్షణలో ఇస్తే ఈ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టరు మహేష్, హెల్త్ సూపర్వైజర్, చంద్రశేఖర్, అనిత, అనురాధ, రోస్లిన్ పాల్గొన్నారు.



## నేషనల్ డీ వార్మింగ్ డే

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** నేషనల్ డీ వార్మింగ్ డే ప్రోగ్రామ్ ను ఎమ్మార్వో లోకనాథం, ఎంపీడీవో మోహన్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొని జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం యొక్క ముఖ్య ఆవశ్యకతను అనగా పిల్లల్లో కలిగేటటువంటి రక్తహీనత మరియు పోషకాహార లోపం ఆకలి లేకపోవడం బలహీనత మరియు ఆందోళన కడుపునొప్పి వికారం వాంతులు అతిసారం మలంలో రక్తం చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలతో బాధపడుతుంటారని మరియు ఈ మందులు సకాలంలో తీసుకోవడం వలన పిల్లలలో రక్తహీనత నియంత్రణకు, ఉపయోగపడుతుందని పౌష్టికాహారాన్ని శరీరం ఉపయోగించుకోవడంలో పరోక్షంగా ప్రయోజనం కలుగుతుందని, వ్యాధి నిరోధకతను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందని, నులిపురుగుల యొక్క వ్యాప్తి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందకుండ పరిశుభ్రత గురించి వివరించారు మరియు ఆల్బెండజోల్ టాబ్లెట్ తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి చెప్పి పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సబర్మతి ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ గిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా ప్రహరీ పనులకు శంకుస్థాపన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చదల పంచాయతీ చదల గ్రామంలో సోమవారం ఈద్గా ప్రహరీ పనులకు ఎన్వీఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత వేణుగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతమైన సమ సమాజం స్థాపించబడాలని మనుషులంతా ఒకే జాతిగా గుర్తించబడే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన ఆకాంక్షించారు. గ్రామాలలో ప్రజలందరూ కుల మతాలు వేరైనా ఎంతో ఆప్యాయంగా బంధాలతో పిలుచుకుంటారని అన్నారు. తనకు సమాజంలోని మనుషులు మాత్రమే ముఖ్యమని వారి కులాలు మతాలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు మాట్లాడుతూ చదల్ల మసీదుకు ఎటువంటి ఆదాయం లేని స్థితులలో వేణుగోపాల్ రెడ్డి మూడు గదులతో కూడిన వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇచ్చి, మసీదు ప్రగతికి తోడ్పడ్డారని తెలిపారు. అంతేకాకుండా ఈద్గా ప్రహరీ పనులకు శంకుస్థాపన చేసినందుకు ముస్లిం నాయకులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి మండల అధ్యక్షుడు విరుపాక్షి వెంకటరమణారెడ్డి నారాయణరెడ్డి నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా వాటర్ హార్వెస్టింగ్ పనులు

### ఏడాది పూర్తికాకముందే దెబ్బతిన్న వాటర్ పైపులు






**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో వర్షపు నీరు సంరక్షణ, భూగర్భ జలాలను పెంచాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో పలుచోట్ల వాటర్ హార్వెస్టింగ్ పనులు చేపట్టి పూర్తి చేశారు. అయితే ఇందుకు సంబంధించిన పనులు నాసిరకంగా జరగడం వల్ల వర్షపు నీటి సంరక్షణ లక్ష్యం నీరు కారుతోంది. ఇందుకు సత్యవేడు పట్టణం బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో చేపట్టి పూర్తిచేసిన వాటర్ హార్వెస్టింగ్ పనులే నిదర్శనంగా నిలుస్తోంది. ఇక్కడ పాఠశాల పైకప్పు నుండి వచ్చే వర్షపు నీటిని సేకరించి భూగర్భంలోకి మళ్లించడానికి 2023లో అప్పటి ప్రభుత్వం వాటర్ హార్వెస్టింగ్ పనులకు గాను ఉపాధి హామీ పథకంలో దాదాపు రూ.67వేలు అంచనా వ్యయంతో ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో అదే ఏడాది వాటర్ హార్వెస్టింగ్ పనులను సంబంధిత గుత్తేదారుడు చేపట్టారు. ఇందులో భాగంగానే ఇంకుడు గుంతనిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో పాటు పాఠశాల పైకప్పు నుంచి వచ్చే వర్షపు నీటిని ఇంకుడు గుంతకు మళ్లించడానికి పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. అయితే పాఠశాల పైకప్పు నుంచి ఇంకుడు గుంత వరకు ఏర్పాటు చేసిన పైపులు దెబ్బ తిన్నాయి. పైగా పైపులు ఏర్పాటుకు తీసిన గుంతలను పూర్చకుండానే వదిలేశారు. దీంతో ఒక్కరోజు కూడా పాఠశాల పైకప్పు నుంచి జాలువారిన వర్షపు నీరు ఇంకుడు గుంతలోకి పారినట్లు లేదు. ఈ పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన వాటర్ హార్వెస్టింగ్ పనులు నాసిరకంగా చోటు చేసుకోవడం వల్ల లక్ష్యం నీరుకారుతోంది. వాటర్ హార్వెస్టింగ్ పనులు ఇక్కడ నాసిరకంగా జరిగిన సంబంధిత ఉపాధిహామీ ఇంజనీర్లు కళ్ళు మూసు కొని బిల్లులు మంజూరు చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. వర్షపు నీటిని ఒడిసి పట్టి ఎక్కడికక్కడే భూగర్భ జలాలు పెంచడానికి గత ప్రభుత్వం వాటర్ హార్వెస్టింగ్ పనులు చేపట్టింది. అయితే పనుల్లో నాణ్యత లోపించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో బీసీ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ నిరుపయోగంగా మారింది. ఇక్కడ ఈ వాటర్ హార్వెస్టింగ్ పనులకు దాదాపు రూ.50 వేలు సంబంధిత గుత్తేదారుడుకు చెల్లించిన ప్రయోజనం లేకపోవడంపై సర్వత్ర విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను వినియోగంలోకి తీసుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గుండెపోటుతో ఎండీయు ఆపరేటర్ మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరూరు, చిల్లమూరు ఎండియూ ఆపరేటర్ ఎల్లసిరికి చెందిన కమతం రామయ్య (48) సోమవారం మధ్యాహ్నం గుండుపోటుతో మృతి చెందారు. స్థానికులు, బంధువుల కథనం మేరకు అందరితో కలుపుగోలు తనంగా, మంచి వ్యక్తిగా, ఆరోగ్యంగా ఉన్న రామయ్య సోమవారం మధ్యాహ్నం వరకు పొలం పనులు చేసుకుని ఇంటికి వచ్చారు. రాగానే భోజనానికి ఉపక్రమిస్తున్న సమయంలో మంచం మీద నుండి కిందికి తూలి పడిపోయాడు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు. స్థానిక రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్ కుమార్, వీఆర్వో కోటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. రామయ్య గతంలో ఓ పత్రిక విలేకరిగా పనిచేయడంతో పలు పత్రికల ప్రతినిధులు, నాయకులు, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎండియూ ఆపరేటర్లు పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలిపారు.





### శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## యువతకు ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**

శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తిరుపతి అలాగే పరిసర ప్రాంతాల యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి 45 రోజులు పాటు ఉచితంగా శిక్షణ కల్పిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదా అవకాశం కేవలం 30 మందికి మాత్రమేనని ఆయన అన్నారు. ఈ ఉచిత శిక్షణ పొందడానికి ఇంటర్మీడియట్ లేదా ఏదేని డిగ్రీ (పాస్ కానీ ఫేయిల్ కానీ) చదివిన అభ్యర్థులు అర్హులని, వారి వయసు 18నుంచి 30 సంవత్సరాలలోపు ఉండాల న్నారు. మంగళవారం (11వ తేదీ) స్థానిక తనపల్లి క్రాస్ రోడ్ నందు గల తాజ్ హోటల్‌లో మధ్యాహ్నం 1-30 గంటలకు అభ్యర్థులు వారి యొక్క ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్, రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు వ్యక్తిగత మొబైల్ నెంబర్ సమర్పించాలని ఆయన వివరించారు. కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగంలో చేర్చే వరకు యువతీ యువకులకు 45రోజుల పాటు ఆ ఉద్యోగానికి కావాల్సిన ఇంగ్లీష్, అలాగే కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన నైపుణ్యాలను (స్కిల్స్) కంప్యూటర్ శిక్షణను ఉచితంగా 45 రోజులు పాటు అందిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 9000469989 (శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్) నెంబర్ను సంప్రదించాలన్నారు.

## కక్ష సాధింపు కాదు అభివృద్ధి మాధ్యేయం

### ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో కక్ష సాధింపులకు అవకాశం లేదని అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గూడూరు టీడీపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఎప్పుడూ కక్షపూరిత రాజకీయం చేయలేదని, ఎన్నికలు జరిగే రోజు నుండి ఇప్పటి వరకు వైసీపీ వాళ్ళే రౌడీ రాజకీయం చేస్తున్నారన్నారు. ఇప్పటకీ నియోజకవర్గ పరిధిలో పలువురు పోలీసు అధికారులు, ఇయర శాఖల అధికారులు వైసీపీ ప్రభుత్వం నుంచి ఉన్నారని తెలిపారు. తాము ఇబ్బందులు పెట్టాలని అనుకుంటే అందరూ అధికారులు మారి ఉండాలన్నారు. ఎలక్షన్ రోజు చిల్లకూరులో జరిగిన గొడవలు దగ్గరనుండి అన్నీ గొడవలకు కారణం ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని ఎద్దేవా చేశారు. ఎన్నికలు జరిగి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వంగెలిచిన రోజునుండి ఎన్నోసార్లు టీడీపీ ఫ్లెక్సీలు వైసీపీ ఆకతాయిలు చించినా, నేను మా పార్టీ నాయ కులు పిలిచి మాట్లాడాము కానీ అక్రమ కేసులు వారిపై పెట్టలేదు. కూటమి ప్రభుత్వంలో మంజూరు చేసిన రోడ్డు పనులకు కూడా మీ నాయకుల పేరు పెట్టమనడం, లేకపోతే పనిచేయనీయకపోవడం ఎంత దారుణమో ప్రజలుగమనిస్తూనే ఉన్నారు. ఎప్పుడో జనవరిలో జరిగిన ఫ్లెక్సీ వివాదానికి ఇప్పుడు వచ్చి రాజకీయం చేయడం దారుణం. వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆయన నియోజకవర్గంలో చేసిన అక్రమాలు ఎన్నోఉన్నాయి. మీ గురించి మీరు చేసిన అక్రమాల గురించి మాట్లాడాలంటే చాలా ఉంది. పోలీసులు, రెవెన్యూ అధికారులను బెదిరించి కక్ష పూరిత రాజకీయాలు చేసింది మీరు కాదా ఒక్కసారి ఆలోచించుకోండి అని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ హితవు పలికారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాలు తీసుకుని ప్రజల్లోకి రండి మేము వస్తాం న్యాయం కోసం పనిచేద్దాం అని అన్నారు.

# తగిన పారితోషికం చెల్లించాలి

## – అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, రిసోర్సు పర్సన్స్ సమస్యలపై మరోసారి పార్లమెంట్‌లో గళమెత్తిన తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అలాగే సెర్ప్, మెప్మా పథకాలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ తీవ్ర అసమానతలకు గురవుతున్నారని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు పార్లమెంటు జీరో అవర్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఇదే అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించిన తిరుపతి ఎంపీ, వీరి సమస్యలకు ప్రాదాన్యతనిస్తూ మరోసారి నేడు సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సమాజ సేవకు అంకితం అవుతున్న వీరి సేవలను కొనియాడుతూ, వీరికి కనీస వేతన చట్టాన్ని అమలు చేసి సరైన జీతాలు అందాంచాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. వీరి సేవలకి తగిన గౌరవం దక్కాలని ఆయన అన్నారు. సమాజానికి అత్యంత కీలకమైన ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే వీరు తగిన వేతనాలను పొందలేకపోతున్నారని తెలిపారు. ఈ సేవకుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, సమష్టి హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి సామాజిక భద్రతను కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. మానవతా దృక్పథంతో వీరి హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వీరి సేవలను గుర్తించి ప్రావిడెంట్ ఫండ్, వైద్య భద్రత, పింఛను వంటి ప్రయోజనాలు కల్పించాలని స్పష్టం చేశారు.

# వైభవంగా మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం మృత్యుంజయ స్వామి అభిషేకం, ప్రతేక పూజలు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వాయు లింగేశ్వరుని సన్నిధిలో మాఘ మాసం, సోమవారం కావడంతో ఆలయంలో రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు, శనేశ్వర అభిషేకాలు స్వామివారికి రుద్రాభిషేకాలు వివిధ రకాల ఆర్జిత సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీని తో భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిట లాడుతు న్నాయి. మృత్యుంజయ స్వామి అభిషేకం సేవను చేపట్టారు. ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వ హించి, మృత్యుంజయ స్వామి మూల విరాట్ కు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో వేదోయుక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం దివ్య అలంకారాలు చేసి ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మృత్యుంజయస్వామికి అభిషేక సేవను భక్తులు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ లోకేష్ రెడ్డి, ఆలయ సూపర్డెంట్ నాగభూషణ యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, పిఆర్ఓ రవి ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా 9 మద్యం షాపులకు లాటరీ పూర్తి : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గీత కుల, ఉపకులాలకు రిజర్వ్ చేయబడిన మద్యం షాపుల కేటాయింలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం డి ఆర్ డి ఏ సమావేశపు మందిరంలో నిర్వహించారు. గీత కుల, ఉపకులాల వారికి కేటాయించబడిన పది 10 మద్యం షాపులకు గానూ పెద్దపంజాని షాపు మినహా మిగిలిన తొమ్మిది 09 షాపులలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, నగరి మున్సిపాలిటీ, పలమనేరు మున్సిపాలిటి, పుంగనూరు మున్సిపాలిటీ, చిత్తూరు రూరల్ మండలం, గుడిపల్లి మండలం, పాలసముద్రం మండలం, వి.కోట మండలం, వెదురుకుప్పం మండలం షాపులను కేటాయించారు. ఈ లాటరీ ప్రక్రియ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టీ.విజయ్ శేఖర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, దరఖాస్తు దారులు, తదితరులు పాల్గొన్నారు.




# నులిపురుగులు లేని సమాజ స్థాపనకు కృషి చేయండి

## – లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నులిపురుగులు లేని సమాజ స్థాపన కు కృషి చేయాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి తెలిపారు.సోమవారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి అధ్యక్షతన చిత్తూరు నగర పరిధిలోని పి సి ఆర్ హైస్కూల్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని చిత్తూరు నగర మేయర్ అముద,లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేడు నులి పురుగుల కార్యక్రమాన్ని నిర్వహించడం సంవత్సరాల పిల్లలు అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలు, హై స్కూల్స్, కాలేజెస్ వరకు అందరు కూడా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని నులిపురుగులు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. తద్వారా మానసిక శారీరక పెరుగుదలతో ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత్ కు నాంది పలకాలని తెలిపారు. చిత్తూరు నగర మేయర్ మాట్లాడుతూ పిల్లలలో నుడి పురుగుల వల్ల మానసిక శారీరక పెరుగుదల లోపాలను సరిదిద్దేందుకు ఆల్బెండజోళ్ళు మాత్రలను తప్పనిసరిగా పిల్లలు వేసుకొని వైద్య ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు చొరవ చూపాలి అన్నారు.డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ పిల్లలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు ,భోజనం తర్వాత మలవిసర్జన తర్వాత మట్టిలో ఆడుకున్న తర్వాత తప్పనిసరిగా చేతులు కడిగి తినాలని చెప్పారు. పిల్లలు అందరూ మధ్యాహ్నం భోజనం తర్వాత తప్పనిసరిగా 400 ఎంజి మాత్రను చప్పరించి మింగాలని తద్వారా నులిపురుగులు లేని సమాజ స్థాపనకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రసాద్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, వైస్ మేయర్ లు రాజేష్ కుమార్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ లోకేష్, డాక్టర్ నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

**పలమనేరు మేజర్ న్యూస్ :** నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నులి పురుగు నివారణ మాత్రలైన ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీలకు పంపిణీ చేశారు. అంతకుముందు నులిపురుగులతో తలెత్తే ఆరోగ్య సమస్యలపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక విద్యార్థిని తప్పనిసరిగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమాలలో పలమనేరు కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ అర్పిత, ఎం.ఈ.ఓ2 బాలసుబ్రమణ్యం, బాలిగోన్నత పాఠశాల హెచ్ఎం లత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, పీ. ఎం. ఓ.ఓ మధు, ఎం. పి.హెచ్.ఈ.ఓ జయశంకర్, టీడీపీ నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, చాంద్ బాషా,శ్రీధర్, కిరణ్, బీ ఆర్ సీ కుమార్, సుధాకర్, శంకరప్ప, భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ నులిపుగుల నివారణ దినోత్సవం

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో జాతీయ నులిపుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో వున్న అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆల్బెండ్ జోల్ మత్రను మింగించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నిలిపురుగులు వున్నవారికి కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఆహారం తిన్న వెంటనే మలవిసర్జనకు వెళ్ళటం, బరువు కోల్పోవడం, భక్కప లచా అవ్వడం, రక్త హీనత అవ్వడం వంటి లక్షణాలూ ఉంటాయన్నారు. నులిపురుగులను నివారించాలంటే విద్యార్థులు తప్పనిసరిగా మలవిసర్జన తరువాత, భోజానానికి ముందర సబ్బుతో చేతులు కడుక్కోవాలన్నారు. అదేవిధంగా భహిరంగ మలవిసర్జన చెయ్యరాదు అన్నారు.ఆరునెలల కు ఒక్కసారి నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను 1–19 సం. వరకు వేసుకోవాలన్నారు. స్కూళ్లు కు హాజరు కానీ విద్యార్థులకు ఈనెల ఫిబ్రవరి 17 వ తేదీన వారికి అల్బెందజోల్ వేస్తామని తెలిపారు. మండలంలో మొత్తం వున్న స్కూల్ పిల్లలు 4061 వీరిలో 3988 మందికి అల్బెండజోల్ మాత్రలు వేశామన్నారు. మండలం మొత్తం 98.2 శాతం కవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సిహెచ్ఓ కాంతమ్మ,హెల్త్ సూపర్ వైజర్ పంకజ, ఎంఎల్ హెచ్ పి గీతశ్రీ, స్కూల్ టీచర్లు,అరోగ్యకార్య కర్తలు సుజాత, వేంకటేశ్వరీ,ఆశా కార్యకర్తలు పారిజాతం,లతా,గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పీజీఆర్ఎస్ వినతులు పరిష్కారించాలి : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై అర్జీలతో వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. గత వారం అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## తహశీల్దార్, ఎంపీడిఓ కార్యాలయల్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

### - కంప్యూటర్లు, ఫ్యాన్లు మీటర్ బోర్డులు దగ్ధం : రూ. 20లక్షల ఆస్తి నష్టం

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఐరాల మండల తహశీల్దార్ ,ఎం పి డి ఓ కార్యాలయాలల్లో సోమవారం విద్యుత్ షాక్ తో విద్యుత్ వైర్లు కాలి పొగలు రావడం చేత కంప్యూటర్లు,ఫ్యాన్లు, విద్యుత్ మీటర్ బోర్డులు దగ్ధమయ్యాయి. పొగలు గమనించిన కార్యాలయ సిబ్బంది వెలుపలికి పరుగులు తీసుకొని వెళ్లినారు. సుమారు 20 లక్షరూపాలు విలువ చేసే ఆస్తి నష్టం కల్గి ఉంటుందని కార్యాలయ అధికార్లు అంచనా వేస్తున్నట్లు ఐరాల మండల తహశీల్దార్ కె మహేష్ కుమార్ తెలిపారు.



## రాష్ట్రీయ దేహదారుడ్య పోటీల్లో బంగారు పతాకం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వరదయ్యపాళెం మండలం అక్సింపాలెంకు చెందిన బాడీ బిల్డర్ వెట్టి శివాజీ రాష్ట్రీయ దేహదారుడ్య పోటీల్లో సత్తా చాటారు.శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎన్ఎం పాఠశాలలో రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోషియేషన్ అసోషియేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ దేహదారుడ్య పోటీల్లో వెట్టి శివాజీ పాల్గోన్నారు.ఈ పోటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 210 మంది బాడీ బిల్డర్ లు పాల్గోనగా 85 కేజీ విభాగంలో బంగారు పతాకంతో పాటుగా మిస్టర్ ఆంధ్రా టైటిల్ విన్నర్‌గా నిలిచిన వెట్టి శివాజీ మరో మారు కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మిస్టర్ యూనివర్స్ వంటి పలు గొప్ప పతాకాలను కైవసం చేసుకున్న శివాజీ, రాష్ట్ర స్థాయిలో 33వ సారి మిస్టర్ ఆంధ్రా టైటిల్ ను కైవసం చేసుకోవడం ప్రశంసనీయం. మిస్టర్ ఆంధ్రా కు అభినందనల వెల్లువ రాష్ట్రీయ దేహదారుడ్య పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి బంగారు పతాకంను సాధించడమే కాక మిస్టర్ ఆంధ్రా " టైటిల్ విన్నర్ గా నిలిచిన వెట్టి శివాజీ కి పట్టణ పుర ప్రజలు, స్నేహితులు, పలువురు పెద్దలు , అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలుతో అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రీయ స్థాయిలో నిలిచిన వెట్టి శివాజీ నేటి యువతారానికి స్ఫూర్తి దాయకమని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పట్టుదలమెరిసిన మిస్టర్ ఆంధ్రా కఠోర దీక్ష, నిరంతర కృషి శివాజీ విజయానికి తొలిమెట్టుగా నిలిచిందని, ఇలాగే మరెన్నో విజయాలతో ముందుకు సాగాలని మండల ప్రజలు , అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## జైన్ ఆలయ పునరుద్ధరణ కార్యక్రమానికి హాజరైన డాలర్స్ గ్రూప్ అధినేత

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** డాలర్స్ గ్రూప్ అధినేత తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రీ దేవాసి సమాజ్ మహమండల్ వారి ఆహ్వానం మేరకు తిరుపతి దామినేడు సమీపంలో నూతనముగా ఏర్పాటు చేసిన శిర్ ప్రంచంద్ ఆలయ పునరుద్ధరణ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన దివాకర్ రెడ్డికి జైన్ మత గురువులు సాంప్రదాయ పద్ధతుల్లో ఆయనకు స్వాగతం పనికి ఆశీర్వచనాలు అందించారు. ఈ క్రమంలో ఆయనతోపాటు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, స్థానిక నాయకులు అన్న రామచంద్ర తదితరులు హాజరయ్యారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం దగ్గరలోని బి జి ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు విచ్చేసిన శ్రీ స్వామీ బాలక్ నాథ్‌జీని డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి,స్వామి వారి ఆశీర్వాదం స్వీకరించారు.









# శివయ్య బ్రహ్మోత్సవాలకు మంత్రులకు, అధికారులకు ఎమ్మెల్యే బొజ్జల ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, అధికారులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈవో టీ బాపిరెడ్డి సోమవారం ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. జంగమయ్య మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని మీరు తప్పక రావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు తప్పకుండా వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు అర్చకులు పాల్గొన్నారు.









## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

**ఓజిలి, మేజర్ న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవనిప్రజల భద్రత,నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై కె స్వప్న తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం మండలం లోని కురుగొండ గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి సమస్యలు సృష్టిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్సై పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి , చుట్టూ పక్క పరిసర ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది , పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో సిబ్బంది సహకారంతో పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరిచారు. ఇందులో భాగంగా, శివారు ప్రాంతాల్లో, బహిరంగంగా మద్యం తాగిన వారిపై పోలీసు సిబ్బంది తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు , నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి రోజూ మండల పరిధిలో ,అన్ని గ్రామాల్లో సాయంత్రం వేళల్లో పోలీస్ గస్తీ ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారు కనిపిస్తే వారిపై కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరుపరుస్తామని తెలియజేశారు. ముఖ్యంగా వైన్ షాపుల సమీపంలో రోడ్లపైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నారన్నారు. ఆయా ప్రదేశాలపై



నిఘా ఉంచామని, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామ ఆమె హెచ్చరించారు.ఈ విషయాన్ని మందుబాబులు గమనించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఆన్ లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్ కు స్పందించ వద్దని,ఏ బ్యాంకు సిబ్బంది అయిన కార్డు నెంబర్, పిన్, ఓటిపి, సీవీవీ వివరాలను ఎప్పుడూ వారు అడిగే అవకాశం లేదని వివరించారు. ఒకవేళ ఎవరైనా అడిగితే వారు సైబర్ నేరగాళ్లని గుర్తించాలని అన్నారు. బ్యాంక్ రేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు లోన్స్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. అనుమతి లేని ప్రైవేటు చిట్స్ ఫండ్ లో చేరి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయిన డయల్ 100 నెంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యంతాగితే కఠిన చర్యలు - డీఎస్పీ

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఈ సోమవారం శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి రివర్ ట్యాంక్‌పై కాళీ ప్రదేశంలో ప్లాస్టిక్ సీసాలు. మద్యం బాటల్ విచ్చలవిడిగా పారవేశారు. ఆ ప్రదేశంలో పారవేసిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు. కాళీ మద్యం సీసాలను పట్టణం మునిసిపల్ సిబ్బంది సహాయంతో సేకరించి వాటిని అక్కడే కాల్చివేసి అక్కడ ఎవరు మద్యం తాగకూడదు అనే ఒక హెచ్చరిక బోర్డును కూడా పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి. నరసింహమూర్తి. శ్రీకాళహస్తి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి. పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రజా సమస్యలు పరిష్కరించండి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలం రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా వినతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎంఆర్ ఓ మధుసూదన్ రావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్ , వీఆర్వోలు వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులలో పేరు మార్పులు, డెత్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యాశాఖ ఐటీ శాఖ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సర్టిఫికెట్లు తీసుకోవచ్చని ఆదేశించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది పేద మధ్యతరగతి ప్రజలకు అవగాహన లేనందున కొద్ది రోజుల పాటు ఈ కార్యక్రమాలను సచివాలయం ద్వారా అందించాలని కోరారు. అంతే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి కార్పొరేషన్ లోన్లకు కూడా ఫిబ్రవరి 12 వరకు సమయం ఉన్నందున వారికి కూడా అధికారులు సహకరించాలని కోరారు. గ్రామీణ రోడ్లు మంజూరైన గ్రామాల్లో కొన్ని చోట్ల అడ్డంకులు లేకుండా రెవెన్యూ పోలీసు యంత్రాంగం. మండల పరిషత్ అధికారులు వారికి సహకరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న కార్వేటి నగరం, ఎస్ఆర్‌పురం, వెదురు కుప్పం సంబంధించి అంగన్వాడీ కార్యకర్తలు, మరియు సహాయకురాలకు ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ పద్మ సునంద తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్వేటినగరం పెద్ద హరిజనవాడ ఎస్ సి 66, వెదురు కుప్పం మండల చిన్న పోడిచేను ఎస్సీ 57, కార్వేటి నగరం ఆర్కే వీబిపేట ఓసి 148, ఎస్ఆర్ పురం మండలం సి.కె.పురం బిసిబి 110, దరఖాస్తులు 12 నుంచి 22 సాయంత్రం ఐదు గంటలకు తమ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నులిపురుగుల సమస్య చిన్నారుల ఆరోగ్యజీవితంపై పెనుప్రభావం చూపుతుందని, ప్రతి ఏడాది దాదాపు 75శాతం చిన్నారులు నులిపురుగుల సమస్యతో బలహీనపడటం,రక్త హీనత,కడుపునొప్పి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని హెచ్.ఎం కేశవులు తెలిపారు.సోమవారం పాఠశాల ఆవరణలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై ప్రత్యేక సమావేశం జరిగింది.పంచాయితీ సెక్రటరీ గోపి, మహిళా పోలీసు కారుణ్య,ఆరోగ్యకర్యకర్థలు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించి వాటి నివారణపై కమ్యూనిటీ మోబలైజ్ ఆఫీసర్ పవిత్ర అవగాహన కల్పించారు. ఆశ వర్కర్‌లు లీల ,అశ్విని, మోహనమ్మ, ఏ. ఎన్ .ఎం శిరీష, పంచాయితీ సెక్రటరీ గోపి, మహిళా పోలీసు కారుణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమలరాజు, హరిత, సుబ్రమణ్యం, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, మాలతి, రాములు, హరి, సుమతీ, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుకు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును రాష్ట్ర హ్యూమన్ రైట్ ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యూమన్ రైట్ అధ్యక్షులు ఎస్ కే మస్తాన్ సాహెబ్, హ్యూమన్ రైట్ ప్రతినిధులు విష్ణు కాంత్, రజనీకుమార్, టిఎంటీ మస్తాన్, ఎస్ కే నయీమ్, ఎస్ కే రిజ్వానా,ఏ. లక్ష్మమ్మ, ఎస్ కే అక్తమీ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత. హెల్మెట్ వినియోగంపై అవగాహన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బండారు పల్లిలో ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగంపై అవగాహనపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగి డ్రైవింగ్ చేయకూడదని. హెల్మెట్ లేనిదే డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల్‌కుమార్, పోలీస్ కానిస్టేబుల్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు గుణశేఖరెడ్డి ,సుబ్రమణ్యం, ద్వారకనాథ్ రెడ్డి, సురేష్ బాబు, రాధకుమారి, వెంకటేశులు, ఉమా మహేశ్వర్, రామచంద్రయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి నూతన ఆలయ పూజల్లో ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రాగానపల్లి పంచాయతీ దండుపాళ్యం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారి ఆలయ పూజా కార్యక్రమాల్లో సోమవారం గ్రామస్థుల ఆహ్వానం మేరకు జనసేన నేత ఎన్ వి ఆర్ ట్రస్ట్అధినేత వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ గ్రామదేవత గంగమ్మ ఆలయాలు ప్రతి గ్రామంలోనూ నెలకొల్పాలన్నారు. అలాగే చదల గ్రామపంచాయతీ గొల్లపల్లి గ్రామంలో వెలసిన అక్క గార్ల అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి, నరేందర్ రెడ్డి,నారాయణ రెడ్డి, చిన్న రాయల్, నరేష్ రాయల్, వెంకటరమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, చిట్టి,చిన్న తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకండి

### - దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా అభ్యసిస్తే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు సూచించారని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా తెలిపారు. సోమవారం చిట్టిబాబు గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే వార్షిక పరీక్షలకు ముందు విద్యార్థులతో మాట్లాడే, పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని సోమవారం దూరదర్శన్ ఇతర సోషల్ మీడియా ఛానల్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమం 11 గంటలకు ప్రారంభమైన చర్చా కార్యక్రమం ఒక గంట సేపు జరిగిందని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉండాలని , తల్లిదండ్రులు ఆ సమయంలో పిల్లలను ఒత్తిడికి గురి చేయకూడదని మోడీ పిలుపునిచ్చారు. విజేత కావాలంటే ఎలా, కాల యాజమాన్యం, లక్ష్యం వైపు సాధన చేయడం, చదువుపై కేంద్రీకరించడం, ధ్యానం, నైపుణ్యాలను పెంచుకోవడం, చేతి రాతను సరి చేసుకోవడం అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నరేంద్ర మోడీ వివరణాత్మకంగా సమాధానాలు చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే, ప్రతి విద్యార్థి వారి అమ్మ పేరుతో ఒక మొక్కను నాటమని సలహా ఇచ్చారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 21 లక్షల మంది పరీక్ష పే చర్చ కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని, దేశవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలన్నింటిలోనూ విద్యార్థులు టీవీలను వీక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుణశేఖర్ రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, బిజెపి నాయకులు రెడ్డి మస్తాన్, ఆనందబాబు, సుందర్ రాజన్, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి వైద్య అధికారులు మరియు ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి 2 భాస్కర్ నాయుడు అన్నారు. సోమవారం పెనుమూరులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నులి పురుగు నివారణకై వైద్య శాఖ అందజేస్తున్న అల్బెండజోల్ మాత్రలు 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది నమిలి మింగాలని కోరారు. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, పిల్లలలో నులిపురుగులు వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం జరుగుతాయని ఆయన హైలైట్ చేశారు. అల్బెండజోల్ తీసుకోవడం వల్ల ఈ పరిస్థితులను నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళల పంపిణీ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భం గా రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళలను నులిపురుగలు నివారణ కోసం పంపిణీ చేసి విద్యార్థుల చే వేయించారు.ఈ సందర్బంగా వైద్యాధికారిని డాక్టర్ ఉషారాణి మాట్లాడతూ పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండోజోల్ మందు బిళ్ళలు వేసుకోవాలన్నారు, దీనివల్ల మన శరీరంలో రక్తహీనతతో పాటు ఇతరవ్యాదులు రాకుండా ఉంటుందన్నారు, పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి అలవాటులను నేర్చుకోవాలని అందులో ముఖ్యంగా పిల్లలందరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు.రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్బెండోజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, ఎంపిఏహెచ్ఈఓ వెంకటరమణ,ఎఎన్ఎమ్ హైమా వతి, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయ బృందం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య

### - ప్రతి రైతు దరఖాస్తు చేసుకోండి

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమం పిబ్రవరి 10 నుండి చేపట్టడం జరుగుతుందని, రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలని, మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు , మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలని,నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారని, ఆర్.యస్.కే కి వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు)విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు ఈ పథకాలకు అర్హులు కాదని,విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలని, ఆ సంఖ్యను ఫోన్లో సురక్షేతంగా భద్రపరచండి లేదా పేపర్పై రాసి ఉంచండి.ఈ గుర్తింపు సంఖ్యను మరిచిపోయినా,ఆర్.యస్.కే. కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో తిరిగి పొందవచ్చునని, ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ఈ సేవలు అందుతాయని, ప్రభుత్వం అందించే పథకాలు,పంటల బీమా, పంటనష్ట పరిహారం వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలుంటాయని, వ్యవసాయ పరికరాలపై రాయితీలు ఉంటాయని, రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరును నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయండి మరియు వారికి సహాయం చేయండి. దయవుంచి ఈ సమాచారాన్ని మన రైతులందరికీ గ్రామంలో ఉన్న యువతలు విద్యావేత్తలు వ్యవసాయ విధేయులు రైతు ల చేరవేయాలని, 28 ఫిబ్రవరి 2025 లోపల నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జ్యోతమ్మ తెల్పారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చేందుకు అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, రానున్న వేసవిలో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని సచివాలయ సిబ్బంది సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సమయపాలన పాటించాలని, హాజరు పట్టిక, రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఓజిలి ఎంపీడీఓ విజయలక్ష్మి అధికారులకు తెలిపారు. మండలంలోని ఇనుగుంట, ఆర్మేనిపాడు, కర్రబల్లవోలు సచివాలయాలను సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని , ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది యొక్క పనితీరు గురించి అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిపై ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ తిరుపాల్, పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, శ్రీలక్ష్మి, నాయకుడు భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బత్తలాపురంలో అగ్నిప్రమాదం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కే బత్తలాపురం నందు సోమవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది సమాచారం అందుకున్న వెంటనే పుంగనూరు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తమసిబ్బందితో ప్రమాద స్థలమునకు వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదం ఎవరో నిప్పు పెట్టడం వల్ల జరిగిందని దీనివల్ల రూ.2000ల వరకు నష్టం జరిగి ఉండొచ్చు అన్నారు.

## అరుణగిరి క్షేత్రంలో అమెరికా వాస్తవ్యులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండమల్లీ శ్వర స్వామి సన్నిధిలో సోమవారం అరుణగిరి క్షేత్ర వ్యవస్థాపక ధర్మకర్తలు అమెరికా వాస్తవ్యులు జ్ఞాన ప్రసూనారెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేకములు, పుష్పాలంకరణ, హారతి, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. శివ, అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉభయ దాతలు నిర్వహించారు.

## మూడు గ్రావెల్ లారీలు పట్టివేత



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న మూడు లారీలను గనుల శాఖ ఎడి కె.శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు పట్టుకున్నామని గనుల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ తెలిపారు. మండలంలోని బంగారమ్మ పేట రెవెన్యూ పరిధి నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు గ్రావెల్‌ను తరలించుకుకొని నాయుడుపేట పట్టణంలో ప్లాట్ కు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికుల ఇచ్చిన సమాచారం మేరకు శిరసనంబేడు వద్ద నాయుడుపేటకు వెళ్తున్న 3 లారీలను గనుల శాఖ అధికారులు పట్టుబట్టారు. గ్రావెల్ తవ్వకాలు, రవాణాకు సంబంధించి వారి వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో లారీలను పెళ్లకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎంతమేరకు గ్రావెల్ తవ్వకాలు చేపట్టారో కొలతలు తీసిన అనంతరం అపరాధ రుసుము విధిస్తామని, అప్పటి వరకు వాహనాలు పోలీసుల అదుపులోనే ఉంటాయని గనుల శాఖ ఎడి కె. శ్రీనివాస్ రావు తెలిపారు.

## బోయకొండ గంగమ్మకు టిడిపి మండల అధ్యక్షుడు పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రాగానపల్లె పంచాయతీ దండుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన బోయకొండ గంగమ్మ ఆలయ పూజా కార్యక్రమాలలో సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, నాయకులు సుబ్రమణ్యం రాజు, మణి, గంగాధర్, రమణ, పాముల హరీ, వెంకటేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగు మందులు తప్పనిసరి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు నులి పురుగు మందులను తప్పనిసరిగా వాడాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ప్రవీణ కోరారు. సోమవారం జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగు మందులను పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యా ర్థులు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగు మందులను తప్పనిసరిగా వాడాలన్నారు. మండలంలో పాఠశాలలు, జూనియర్ కళాశాలలో 5020మంది విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులను వేపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో అమర్నాథ్, వెదురుకుప్పం ఎంఈఓలు మహేశ్వరరావు, దామోదరం, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, పచ్చికాపలం హెల్త్ అసిస్టెంట్ పట్టుబాల కృష్ణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు నులిపురుగుల నియంత్రణ మందులను పంపిణీ



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తయ్యూరు మండల పశు వైద్య కార్యాలయంలో జాతీయ డి వామింగ్ దినోత్సవం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విర్బక్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పాడిఆవులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పాడి ఆవులు కలుషితమైన నీరు మేత ద్వారా కడుపులోకి పురుగులు చేరి పోషకాలను అందకుండా చేస్తున్నాయని అన్నారు. నులిపురుగుల నివారణ మందులు పాడి ఆవులకు వేయడంతో పాల ఉత్పత్తి బాగా పెరిగి ఆవు ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. విర్బక్ కంపెనీ ఆధ్వర్యంలో పాడి రైతులకు డి వార్మింగ్ మందును అందించామని అన్నారు. అనంతరం పాడి రైతులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విర్బక్ కంపెనీ నరసింహ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురుగుల నివారణ దినోత్సవం




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సుభారాం డిగ్రీ కళాశాల నందు సోమవారం జాతీయ పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా పురుగులు నివారణ మాత్రలను వినియోగించడం ఎంతో ముఖ్యమని అన్నారు విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్ల ఉచితంగాపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కె. అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలను కట్టడి చేసేందుకే కార్డన్ సెర్చ్ : డీఎస్పీ చెంచుబాబు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు అన్నారు. సోమవారం నాయుడుపేట మండల పరిధిలోని శ్రీనివాసపురంలో డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ బాబీ, నాలుగురు ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వాహనాల తనిఖీ చేశారు. కాలనీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్‌లో ఎస్సైలు ఆదిలక్ష్మి, నాగరాజు, అజయ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనంను అడ్డుకుంటున్న వ్యక్తి పై చర్యలు తెయనుకోండి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** తమ గ్రామంలో చేపడుతున్న కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న రమేష్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పూతలపట్టు మండలం బి. రామాపురం దళిత మహిళా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు గ్రామానికి చెందిన నాలుగు మహిళా సంఘాల ప్రతినిధులు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ తమ



గ్రామంలో నాలుగు మహిళా సంఘాలున్నాయని, అయితే ఆయా సంఘాల కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుగా కమ్యూనిటీ భవనం లేక వీధిలోని చెట్ల కిందనే సర్దుకుపోవాల్సి వస్తోందన్నారు. దీంతో గ్రామంలోని ఒక పాడుబడ్డ బావిని పూడ్చివేసి, ఆ స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు పూనుకున్నామన్నారు. ఈ క్రమంలో ఇంటికి రూ.5 వేలు చొప్పున విరాళాలను సైతం సేకరించుకున్నామన్నారు. అయితే బావిని పూడ్చివేసే సమయంలో తమ గ్రామానికే చెందిన రమేష్ సంబంధిత స్థలంలో తాను కొనుగోలు చేసిన గ్రామకంఠం భూములకు 15 అడుగుల మేర దారిని కేటాయించిన తర్వాతనే కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుకోవాలని దౌర్జన్యం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఐదు అడుగుల మేర దారిని కేటాయిస్తూ స్థానిక తాసిల్దార్ ఇచ్చిన ఆదేశాలను సైతం రమేష్ పాటించడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవిన్యూ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థులతో ప్రధాని మోదీ సంభాషణ



**పలమనేరు. మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో 6నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని తొలగించడానికి సోమ వారం ఉదయం 11 గంటలకు ప్రతి పాఠశాలలో ప్రతి తరగతిలో ఐఎఫ్‌పి స్మార్ట్ టీవీలు కంప్యూటర్ల ద్వారా ప్రధానమంత్రి విద్యార్థులతో సంభాషణలను వీచించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం విద్యాశాఖ అధికారిణి పి. లీలారాణి పలమనేరు గవర్నమెంట్ పాఠశాలను సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ పరీక్షపై చర్చ 2025 8వ ఎడిషన్ను విద్యార్థులందరూ చక్కగా చూసి పరీక్షలపై సానుకూల దృక్పథం కల్పించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షంషీరు, తదితరులు పాల్గొన్నారు.

## జలిటిన్ స్టిక్ పేలి ఒకరి మృతి- మరొకరికి గాయాలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** రోడ్డు పనుల్లో భాగంగా బండరాలను పగలగొట్టేందుకు అమర్చిన జలిటిన్ స్టిక్ పేలి ఒకరు మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చిత్తూరు రూరల్ మండలం ఉయ్యాల చింత వద్ద చోటుచేసుకుంది. చిత్తూరు- తర్చూరు జాతీయ హై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఉయ్యాల చెంత వద్ద బండరాలను పగలగొట్టేందుకు ఆదివారం రోడ్డు పనులు చేస్తున్న కార్మికులు జలిటిన్ స్టిక్ అమర్చారు. సోమవారం ఉదయం వీటిని పరిశీలించేందుకు నల్లగొండ జిల్లా 10 పట్ల గ్రామానికి చెందిన రోడ్డు పనుల కార్మికులు పరిశీలిస్తూ బండరాయిని తొలగిస్తుండగా బండరాలను పగలగొట్టేందుకు అమర్చిన జలిటిన్ స్టిక్ పేలింది. ఈ సంఘటనలో నల్గొండ జిల్లా 10 పట్ల కు చెందిన అన్నదమ్ములు గాయపడ్డారు. తీవ్ర గాయాలు పాలైన అంజు (45) అక్కడికక్కడే మృతి చెందగా అంజు సోదరుడు యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ యాదగిరిని 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో తమిళనాడు రాణి పేట సీఎం సి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన చిత్తూరు తాలూకా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## బలిజ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయవాది గంగయ్య నాయుడు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గబ్బిళ్ళ కోటూరుకు పోవు రహదారి ప్రక్కన గల శ్రీ రమ గార్డెన్స్ వద్ద హైకోర్టు న్యాయవాది పోలూరు గంగయ్య నాయుడు చెందిన స్థలంలో పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం కళ్యాణమండపం నిర్మాణానికి విరాళంగా ఇచ్చిన స్థలములో సోమవారం ఉదయం "స్థలదాత శ్రీ పోలూరు గంగయ్య నాయుడు"చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. అనంతరం హైకోర్టు గంగయ్య నాయుడుకు పలువురు పూలమాలలు వేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానించినారు. అనంతరం హైకోర్టు లాయర్ గంగయ్య నాయుడు మాట్లాడుతూ మనమందరం కలిసి మెలిసి మనం అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుందామన్నారు. అందరూ సమిష్టి కృషితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ అభ్యుదయ సేవా సంఘం గౌరవాధ్యక్షులు, సుధాకర్, అధ్యక్షులు రూపేష్, లాయర్ లక్ష్మీపతి కిరణ్, పి జె సి బాబు,దైవప్రసాద్, గాజుల చంద్ర, ఏకే మూర్తి, డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, కె.ఆర్ జయశంకర్, చెంచు రెడ్డి రాయల్, సుబ్బ నాగయ్య, జిల్లేడు అరుణ్ కుమార్, పూల చైతన్య మోహన్, ముని రాజా, గోవర్ధన్, గంటా ఊరు చంద్ర, శ్యామ్, డాక్టర్ జనార్దన్, సుదర్శన్ బాలాజీ, శివకుమార్, గణేష్, కోటి, హరీష్, నరేష్, రామ్ జయం, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, చిట్టి, రమేష్, దొరస్వామి, సుబ్రహ్మణ్యం, జగదీష్, హేమంత్, రవి, సిద్దయ్య,గజేంద్ర, సెందిల్‌లతో పాటు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు. పూజా కార్యక్రమం ముగిసేక వచ్చిన వారికి టిఫిన్ అందించడం జరిగిందన్నారు.

## డిప్యుటేషన్ మాయాజాలంతో
# పలుమండలాల్లో ఇన్‌చార్జ్ ఏఈలుగా సబ్ ఇంజనీర్లు

### నాగలాపురం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పరిస్థితి ఇది




**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పనిచేస్తున్న సబ్ ఇంజినీర్లే ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ లాగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా నాగలాపురం విద్యుత్తు సబ్ డివిజన్‌కి సంబంధించి సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, వరదయ్యపాలెం, శ్రీసిటీ చెరివి విద్యుత్ సెక్షన్లు కొనసాగుతున్నాయి. ఇందులో సత్యవేడు విద్యుత్ సెక్షన్‌కు సంబంధించి గతంలో రెగ్యులర్ ఏఈగా పనిచేసిన విజయ్ వెంకటేష్‌ను పెండింగ్ విద్యుత్తు పనులపై ఆరోపణ రావడంతో 2023లోనే సెలవుపై వెళ్ళిపోయారు. దీంతో అప్పటి సబ్ ఇంజనీర్ రాజ్ కిరణ్‌కు ఏఈ ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించడం తదనంతరం ఆయన కూడా బదిలీ కావడంతో ప్రస్తుతం సబ్ఇంజనీర్‌గా పనిచేస్తున్న రవి ఇన్చార్జి ఏఈగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే గత ఏడాది జరిగిన సాధారణ బదిలీల్లో సెలవుపై వెళ్లిన రెగ్యులర్ ఏఈ విజయ్ వెంకటేష్ వరదయ్యపాలెంకు బదిలీ చేశారు. కానీ సత్యవేడు విద్యుత్ సెక్షన్‌కి సంబంధించి గత ఏడాదిన్నరగా రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో వినియోగదారులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. పైగా ఇంచార్జ్ ఏఈలుగా అదనపు బాధ్యతలు చూస్తున్న సబ్ ఇంజనీర్లకు మండల స్థాయిలో పర్యవేక్షించడం భారంగా మారుతుంది. అలాగే పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో కూడా అక్కడ పని చేస్తున్న సబ్ ఇంజనీర్లు సుబ్రహ్మణ్యం, పృధ్వీరాజ్ ఇన్చార్జి ఏఈలుగా వ్యవహరిస్తున్నారు. కానీ ఇక్కడ గత ఏడాది జరిగిన సాధారణ బదిలీల్లో రెగ్యులర్ విద్యుత్తు ఏఈలుగా కాంచన, వెంకట పురుషోత్తం నియమితులైనట్టు సమాచారం. అయితే ఇక్కడ డిప్యుటేషన్ మాయాజాలం చోటుచేసుకున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాజకీయ పలుకుబడితో వీరిద్దరూ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే డిప్యుటేషన్ ఉత్తర్వులుపై వారి అనుకూల ప్రాంతాల్లో ఏఈలుగా పని చేస్తున్నట్టు సమాచారం. దీంతో నాగలాపురం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు తదితర మూడు మండలాల విద్యుత్ సెక్షన్ పరిధి ఇన్చార్జ్ మయంగా మారింది. నాగలాపురం విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు సెక్షన్ కార్యాలయాల నిర్వహణ ఇన్చార్జ్ మయంగా మారుతున్న, డిప్యూటేషన్ మాయాజాలం చోటు చేసుకుంటున్న సంబంధిత ప్రజాప్రతినిధులు దీనిపై పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దీనిపై ఉన్నత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వేరేచోట పని చేస్తున్న విద్యుత్ ఏఈల డిప్యూటేషన్ ఉత్తర్వులు రద్దు చేయడంతో పాటు సత్యవేడు సెక్షన్కు రెగ్యులర్ ఏఈని నియమించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మారని తీరు.. తప్పని ట్రాఫిక్ తిప్పలు...
# అత్యవసరానికి అడ్డంకులే..!

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమస్యను పరిష్కరించే వారికోసం ఎదురు చూస్తున్న తరుణంలో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ రంగంలోకి చిత్తూరు నియోజకవర్గాన్ని ట్రాఫిక్ రహిత ప్రాంతంగా మార్చాలన్న ఉద్దేశంతో ట్రాఫిక్ అధికారులతో పాటు నగరపాలక సంస్థ అధికారు, ప్రజల తో కలిసి ట్రాఫిక్ నివారణకు గల మార్గాలను అన్వేషించడం ఆపై ట్రాఫిక్ నివారణకు సంబంధించి ప్రణాళికను రూపొందించి దానిని అమలు పరచాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. అయితే ఆయన సూచనలను పాటించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సి ఉన్న అధికారులు ఆయన ఆదేశాలను పాటించకపోవడం. వారి మారని తీరుతో ట్రాఫిక్ సమస్య కు సంబంధించిన తిప్పలు నగర ప్రజలకు తప్పడం లేదు. దీనికి తోడు చిత్తూరు నగర ప్రధాన మార్గాలలో నిత్యం జన సందడి అధికంగా ఉండే ప్రాంతాలలో వీధి వ్యాపారస్తులు, ఫుట్ పాత్ పై కూరగాయల అమ్మకదారులు, తోపుడు బండ్లు పై పనులను అమ్మేవారు, నాలుగు చక్రాల వాహనాలపై చిన్నా చితక వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలను చేసుకుంటుండడంతో ట్రాఫిక్ మరింత అధికమై కనీసం ద్విచక్ర వాహనాలలో ప్రయాణించాలన్న తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. చిత్తూరు నడిబడ్డలో గల బస్టాండ్ ప్రాంతంలో నగరపాలక సంస్థ అధికారులు చిరు వ్యాపారస్తులను, కూరగాయల వ్యాపారస్తులను ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయించి వారికి కేటాయించిన రైతు బజార్ తరలించి చిత్తూరు శాసనసభ్యులు చెప్పిన విధంగా రైతు బజార్లలో వ్యాపారాలు కొనసాగించాలని తెలియజేసిన వారు ఏమాత్రం స్పందించకుండా నేటికీ అదే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా వ్యాపారాలను కొనసాగిస్తాం అంటూ ధీమాతో ఉంటున్నారు. నగరంలోని చర్చి వీధి, సుందరయ్య వీధి, పాత బస్టాండ్, డాక్టర్ పత్తి స్ట్రీట్, బజారు వీధి, గాంధీ రోడ్, పరిసర ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ఈ వ్యాపారస్తులు అందరూ కూడా ప్రధానంగా ఈ మార్గాలలోనే అనధికార వ్యాపారాలు చేస్తుండడంతో సమస్య అధికమవుతుందే గాని ఏ మాత్రం తగ్గడం లేదు. అలాగే చిత్తూరు బ్రహ్మానంద రెడ్డి పాత బస్టాండును ఆధునికరించి మల్టీప్లెక్స్ సముదాయాన్ని ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ ఆలోచించి ఆ మేరకు అభివృద్ధికి ఉపక్రమించిన కొంతమంది నగరంలోని చోటా నాయకులు అభివృద్ధిని స్వాగతించాల్సింది పోయి అడ్డుకోవడం ఏ మాత్రం సబబు కాదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు గురుజల జగన్మోహన్ చిత్తూరు నగరాన్ని ట్రాఫిక్ రహిత నగరంగా మార్చాలని అనుకుంటా కలలు నెరవేరుతుందా అని కూడా అభిప్రాయపడుతున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు చిత్తూరు శాసనసభ్యులు ప్రజల కోసం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో తరతరాలుగా తిష్ట వేసుకొని ఉన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం జరుగుతుందని భావించారు. అయితే చిత్తూరు ప్రధాన రహదారి మార్గంలోని కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం బట్టి చూస్తే దీని వెనక శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి కొంతమంది పన్నుతున్న కుయుక్తులు అని తెలుస్తోంది. గతంలో ఎంతోమంది చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన ఈ ట్రాఫిక్ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దానిని దృష్టిలో ఉంచుకొని స్థానిక శాసన సభ్యునిగా ప్రజలను ట్రాఫిక్ సమస్యల నుండి బయటపడడం కోసం ఆయన పడుతున్న తపన తప్పకుండా నెరవేర్చేందుకు ఆయన వెంట మేముంటామని నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో ఆయన వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తుండడం కోసమెరుపు. ట్రాఫిక్ సమస్య తీరుతుందని ఎలాంటి ఇబ్బందులు ఉండవని వాహనచోదకులు సైతం తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# ఆర్టీసీ బస్సులు మంజూరుపై రవాణా శాఖ మంత్రికి కృతజ్ఞతలు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గూడూరు డిపోకు నూతనంగా మంజూరు 9 నూతన బస్సులను గూడూరు ప్రాంగణంలో అధికారులు, నాయకులతో కలసి స్థానిక ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది. రాష్ట్రం గతంలో ఎప్పుడైనా ఎక్కడైనా నూతన బస్సులు ప్రారంభించిన దాకలాలు లేవు.మొన్న వాకాడు డిపో నందు 10 నూతన బస్సులను గూడూరు డిపో నుండి 9 కొత్త బస్సులను ప్రారంభిస్తున్నాం ఒక్కోబస్సు విలువ సుమారు 60 లక్షల రూపాయలు ఉంటుంది. 5 కోట్ల 40 లక్షల రూపాయలతో బస్సులను ప్రారంభించాము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో 27 బస్సులను ప్రారంభించాము. వీటి విలువ సుమారుగా 16 కోట్ల 20 లక్షల రూపాయలు. ఈ నియోజకవర్గానికి బస్సులును మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాక మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## క్రమం తప్పకుండా నులిపురుగుల నివారణ మందులు తీసుకోండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వారి సహకారంతో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరిగింది. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా నులి పురుగు నివారణ మందులు తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ నులిపురుగులు పారిశుధ్యం, పరిశుభ్రత తక్కువ ఉన్న ప్రాంతాలలో పిల్లలకు సోకుతాయని ఈ ఇన్ఫెక్షన్లు రక్తహీనత పోషకాహార లోపంకు దారితీస్తాయని తద్వారా పిల్లల మానసిక శారీరక అభివృద్ధిని అడ్డుకుంటాయని తెలియజేశారు. 283 అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంజుల, కళాశాల అధ్యాపకులు రఘురాం, జోగి ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం శని త్రయోదశి సందర్భంగా ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండ పాణి మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలో స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల దళిత నాయకులు తీర్మానించారు ఈసారి వైభవంగా కనివిని ఎరుగని విధంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలని నిర్ణయించుకున్నారు కార్యక్రమాలు మండలంలో ఉన్న బడుగు బలహీనవర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరూ మమేకమై జరగబోవు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడమైనది! ఈకార్యక్రమంలో డాక్టర్ జీవరత్నం చిత్తూరు చుడ జూనియర్ ప్లానింగ్‌ఆఫీసర్ షణ్ముగం, రామమూర్తి, వెంకటరమణ, జయపాల్, కంజేరి షణ్ముఖం, ఉమాపతి, బాలాజీ, నయనం పల్లె రవి, కొత్తకోట నాగరాజు, అమర్నాథ్, మురగయ్య, రాజేంద్ర, నాగరాజు, పాల్గొన్నారు.

## కన్నవరం రోడ్డుకి ఎప్పటికి మోక్షం

### - రోధిస్తున్న కన్నవరం ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరవండి

**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఈరోజు కన్నవరం రోడ్డు దుస్థితి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి కావడం ఈ ప్రభుత్వానికి ఎన్నిసార్లు పోరాటాలు ద్వారా నిరసన కార్యక్రమాలు చేపట్టిన. కళ్ళు ఉండి చూడలేక చెవులు ఉండి వినలేక. ఈ ప్రభుత్వం వ్యవహారి శైలి ఉంది అని.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మెలుగు రమేష్ కన్నవరం ప్రజలతో కలిసి రాస్తారోకో నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే. ఉన్నారా లేదా ఇన్చార్జిలు ఉన్నారా సత్యవేడు. ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉంది నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై కూడా స్పందించక పోవడం విడ్డూరం ఆయన అన్నారు ఎమ్మెల్యే ప్రతి ప్రెస్ మీట్ లో దళిత ఎమ్మెల్యే అని చెబుతూ బాధతో నా మీద కక్ష కట్టారని పసుపు కండువా వేసుకొని తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాకు సత్యవేడు సీటు ఇచ్చి గెలిపించారు అని చెబుతూ ఒకపక్క ఇన్చార్జిల పేరుతో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులను గాలికి వదిలేస్తున్నారని. అసలు పోరాటాల వల్ల ప్రజలు సమస్యలు పట్టించుకునే విధంగా ఉండే తప్ప గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు ధ్వంసం అయినా రోడ్డును ఇప్పటిదాకా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అర్థం కావడం లేదని. మొన్నటి దినం కూడా కలెక్టర్ గారు సత్యవేడు రాకుండానే అటువైపు వెళ్లిపోవడం లో కూడా అనుమానం ఉంది. ఇలా.చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు మరెన్నో ఉన్నాయి సత్యవేడు నుండి కన్నవరం టిపి కోట. నాగలాపురం రోడ్డు దుస్థితులు చూస్తూ భయానక వాతావరణం ఉన్నప్పటికీ పట్టించుకోని నాథుడు లేదా ప్రభుత్వం చిత్త శుద్ధితో రవాణా సౌకర్యం ఏర్పరచాలని. ఆయన అన్నారు ఈ క్రమంలో మార్కండేయ మంగయ్య వరమ్మ మునెమ్మ గౌరి లక్ష్మి శాంతా సరోజ గోవిందమ్మ. కుప్పమ్మ మౌలమ్మ తదితరులు మహిళలు పాల్గొన్నారు.




## ఏపీ మాల కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం



**ఐరాల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్ ,డైరెక్టర్లు కు స్థానిక జనసేన,కూటమి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలకడంతో పాటు గజమాలలతో దుస్సాలువలతో ఘన సన్మానం చేశారు. వీరికి మహేష్ స్వేరో అంబేద్కర్ , వినాయకస్వామి చిత్రపటంతో పాటు కాణిపాక వరసిద్ది వినాయక స్వామి ప్రసాదాన్ని అందించారు. వీరితోపాటు మాలకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ , జనసేన గంగాధర్ నెల్లూరు ఇన్ చార్జీ పొన్న యుగంధర్ , టిడిపి అధికార ప్రతినిధి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారి పాల్గొన్నారు. ఈసం దర్భంగా ఛైర్మన్ విజయకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో దళితులకు ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి ఆర్థిక అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని, గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా,దళితులకు ప్రత్యేక పథకాలు అమలు చేయ డంతో పాటు,యువతి యువకులకు స్వయం ఉపాధి పథకాల అమ లుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా పొన్న యుగంధర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆర్థిక అభి వృద్ధి దిశగా అడుగులు వేసేలా చొరవ చూపిస్తామని తెలిపారు. అలా గే పూరిమిట్ల కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు తప్పకుండా మేలు జరుగుతుందని మాల కార్పొరేషన్ ద్వారా అందరికీ తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తరువాత జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ ఉమ్మడి కూట మిలో ఉన్నత విద్యావంతులు,నిరంతరం పేద,బడుగు,బలహీన వర్గాల పట్ల అండగా నిలుస్తూ,ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న యువ నాయ కులు పెదపూడి విజయ్ కుమార్, పొన్న యుగంధర్,కుమారి లాంటి నాయకులకు మాల కార్పొరేషన్‌లో ఉన్నత పదవులు కేటాయించినం దుకు సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,చైర్మన్ విజ య్ కుమార్ ఆధ్వర్యంలో మాల సామాజిక వర్గానికి ఎంతో మేలు జరు గుతుందని, భవిష్యత్తులో స్వయం ఉపాధి చేసే యువతి యువకుల సంఖ్య రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు అజిత్ కుమార్,పవన్, యువరాజ్, దినేష్,కిరణ్,కిరణ్ కుమార్,ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు, మేధావులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు సాధనకై సిపిఐ ధర్నా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇల్లు కట్టించాలని సిపిఐ పార్టీ ధర్నా నిర్వహించడం జరిగింది. గత ప్రభుత్వం పట్టణంలో ఒక సెంటు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు గత ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాకముందు అధికారులకు వచ్చిన తర్వాత గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇస్తామని ఇల్లు కట్టడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని సిపిఐ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది అదే విధంగా ఈరోజు ఇల్లు స్థలం లేని పేదలకు అర్జీలు రాసుకొని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రొద్ద గోపి ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఆర్కాట్ మురళి. శ్రీకాళహస్తి మండల కార్యదర్శి శివకుమార్. ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు చారులత. మున్సిపల్ ఏఐటిసి అధ్యక్షులు హరి. జాన్. తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడులో పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని... అదేవిధంగా రూ. 5 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ నిత్యం తిరుగుతున్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అందుకే సీపీఐ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు మురళి చెప్పారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఎన్నికల హామీ నెరవేర్చాలన్నారు. లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గుర్రయ్య, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకురాలు చారుశీల, మండల నాయకులు నరసయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ అధ్యయన తరగతులు



**పూతలపట్టు (మేజర్ న్యూస్):** పుతలపట్టు గ్రంథాలయంలో సోమ వారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు భారత రాజ్యాంగం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన తరగతులు పూతలపట్టు సర్పంచి మాసలమని చేతుల మీదుగా పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాల అధికారి తాళ్ల రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి సర్పంచ్ శ్రీ మాస్లమణి మాట్లాడుతూ త్యాగశీలి ఆయన చేసినటువంటి సేవలు మర్చిపోలేనివని ఈరోజు కూడా పేదవారిపైనా ఆయన చూపినటువంటి తను కొవ్వొత్తిలా కరిగిపోతూ తన జాతికి వెలుగునిచ్చారు అన్నారు. అదేవిధంగా జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని లేకుంటే మా జీవితాలు లేవు అన్నారు. రిటైర్డ్ ఆర్టీసీ కంట్రోలర్ మాసలమణి మాట్లాడుతూ పేదల పెన్నిధి ఆశాజ్యోతి జీవితం అంతా కూడా దళిత జాతి జ్యోతిగా మారిపోయారు అన్నారు. ఆ కణం బట్టు బట్టు సర్పంచ్ ఎమ్మెస్ మనీ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే నాకు పిచ్చి అన్నారు వారి బాటలోనే నా జీవితం పయనం చేస్తాను అన్నారు. జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్రీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ అంబేద్కర్ పడినటువంటి కష్టాలు నష్టాలు తన జాతి ముందుకు రావాలని తన జాతి కోసం ఈ రథం ముందుకు సాగాలి అని ఆయన బాధపడ్డారు అన్నారు జాతి కోసం కష్టపడినటు వంటి రెయ్యింపగలు చేసిన ప్రయత్నాలు అన్నీ కూడా నా ఉద్యోగస్తులు అందరూ ముందుకు తీసుకుపోతారు అని ఆశించారు. అంబేద్కర్ తను హిందువుగా పుట్టిన చనిపోయేటప్పుడు హిందువుగా చనిపోను అన్నారు. అందుకే ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించారు ముందుకు తీసుకోవాలి ఎవరైనా ఉంటారేమో అని ఎదురు చూశారన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు నాదముని మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లవేళల సేవ చేయడానికి నేనే ముందు అందులో ఉంటాను అన్నారు. ఐరాల ప్రభాకర్ మాట్లాడుతూ ఓటే మన ఆయుధం అన్నారు దానిని గుర్తించి ఎవరైతే వేస్తే వాళ్లే రాజ్యాంగానికి దోహదం చేసిన వారు అవుతారన్నారు. ఐరాల విశ్వనాథం మాట్లాడుతూ ఉద్యమాలు చేస్తేనే తప్ప మన జీవితాలు బాగుపడవు అన్నారు ఎంపీటీసీ షణ్ముగం మాట్లాడుతూ ఎల్లవేళలా దళిత జాతికి నేనెప్పుడూ చేయూతనందిస్తాను అన్నారు. బయటపల్లె పంచాయతీ సర్పంచ్ శ్రీ బాలాజీ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఇచ్చి పేదవారికి ఎంతో మేలు చేసినారు అన్నారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు భారత రాజ్యాంగం యొక్క విలువలు తెలుసుకోవాలన్నారు ప్రాథమిక హక్కులు ప్రాథమిక సూత్రాలు ఇవన్నీ ప్రతి ఒక్క ప్రజలు కూడా తెలుసుకోవాలని భారత రాజ్యాంగాన్ని చదవాలని పిలుపునిచ్చారు.